క్లుప్తంగా

సిద్దవటంలో పోలీసుల కవాతు

సిద్దవటం : రానున్న ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రమైన సిద్దవటంలోని దిగువపేట నుంచి పోలీసు స్టేషన్ వరకు శనివారం ఒంటిమిట్ట సీఐ పురుషోత్తంరాజు, సిద్దవటం ఎస్ఐ పెద్ద ఓబన్న ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక

సిద్దవటం : పార్వతీపురం గ్రామంలో ఉన్న ఎస్ పీబీవీడీ సభ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న పి.నిఖిల్ జవహర్ అనే విద్యార్థి జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారని ఎంఈఓ శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కరస్పాండెంట్ ఎం.డి.మధుసూదన్, ఎంఈఓ-2 అరుణ, వీఆర్ఓ గౌస్, ఉపాధ్యాయ బృందం నిఖిల్‌ను అభినందించారు.

నివాళి

ఓబులవారిపల్లె : ముక్కావారిపల్లె గ్రామానికి చెందిన ఎల్లారెడ్డిగారి రామలక్ష్మమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డిలు మృతురాలు రామలక్ష్మమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

శనీశ్వరుడికి పూజలు

నందలూరు(రాజంపేట) : శని త్రయోదశి పురస్కరించుకొని అరవపల్లె రైల్వే ఆవరణలోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో కొలవైన శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు సరసా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన తైలాభిషేకంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రంజాన్ ఫిత్రా పంపిణీ

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణ పరిసర ప్రాంతాలలో కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మస్తాన్ ఆధ్వర్యంలో 250 మంది నిరుపేద ముస్లింలకు రంజాన్ ఈద్ ఫిత్రా పంపిణీ శనివారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ముస్లింలు రంజాన్ పండుగ ఘనంగా జరుపుకోవడానికి తోడ్పాటుగా రంజాన్ ఈద్ ఫిత్రా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో షావలీ, బాషా, ఇర్ఫాన్ నవాబ్, మౌలా, ఖాదర్ బాషా పాల్గొన్నారు.

సేవా పథకానికి ఎంపిక

రామాపురం : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ ఆవులకుంట గోపాల్ పోలీస్ శాఖా పురస్కారానికి ఎంపికయ్యారు. పోలీస్ టాస్క్ ఫోర్స్ రెడ్ శాండల్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరించినందుకు గోపాల్‌కు కఠిన సేవా పథకాన్ని ఉగాది పర్వదినాన తిరుపతిలో అందజేయనున్నారు.

ఉగాది క్యాలెండర్ ఆవిష్కరణ

పుల్లంపేట : మండల కేంద్రంలోని శ్రీ శాంతి లింగేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్రోధి నామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యుతిరాజు జయసింహస్వామి, ములక్కాయల పెంచల్ రెడ్డి, సాధు సుబ్బరాయుడు, మామిళ్ల సురేష్, మనోహర్ రెడ్డి, ప్రసాద్, భజరంగ్‌దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామాలు

చిన్నమండెం : ప్రజలకు సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నారని వలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నమండెం మండలంలో వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మండలంలోని కొత్తపల్లి, మల్లూరు, వండాడి గ్రామాల వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాల పత్రాన్ని ఎంపీడీఓ రామకృష్ణకు సమర్పించారు.

లక్ష్మీనరసింహుడికి పూజలు

రాజంపేట రూరల్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన భువనగిరిపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య కుమారుడు పసుపులేటి వీర పవన్‌కుమార్ పాల్గొని నిర్మాణంలో ఉన్న రాజగోపురానికి ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చినట్లు ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు. అదే విధంగా రాజంపేటలో నివాసం ఉంటున్న రావూరు శ్రీనివాసులు తన తండ్రి రావూరి గోపాలయ్య జ్ఞాపకార్థం తన తల్లి ప్రభావతమ్మ, సతీమణి శిరీషలతో కలిసి రూ 1,01,116 విరాళాన్ని అందజేశారు.

నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రాయచోటి అర్బన్ : ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వాసుబాబు అన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాయచోటి మున్సిపల్ కమిషనర్, ఎంసీసీ అధికారులు పట్టణ పరిధిలో తనిఖీలను ముమ్మరం చేశారు. రాయచోటి రిటర్నింగ్ అధికారి, ఆర్‌డీఓ ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తున్నారు. పట్టణంతోపాటు శివార్లలోని పలు బట్టల గోడౌన్‌లను మున్సిపల్ కమిషనర్ వాసుబాబు, ఆర్ఐ మల్లికార్జున, ఏఎస్ఐ జోసఫ్‌లు తనిఖీలు చేశారు. చీరలు, ఇతర వస్తువులు అధిక సంఖ్యలో గోడౌన్‌లలో నిల్వ ఉంచరాదన్నారు. స్టాక్‌కు సంబంధించిన జీఎస్‌టీ బిల్స్, ఇన్‌వాయిస్‌లు కచ్చితంగా ఉండాలన్నారు.

ఘనంగా బీజేపీ వ్యవస్థాపక దినోత్సవం

రాజంపేట టౌన్ : బీజేపీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయుడు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

వైఎస్సార్‌సీపీ కోసం 'మేము సైతం'

సీఎం జగన్‌కు మద్దతుగా ఆటోవర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



పట్టణంలో ఆటో యూనియన్‌ల ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ప్రభుత్వవిప్ కొరముట్లను గజమాలతో సన్మానిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

రైల్వేకోడూరు : వైఎస్సార్‌సీపీ విజయానికి తామంతా కృషి చేస్తామని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. శనివారం వైఎస్సార్‌సీపీ మద్దతుగా వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి కోడూరు బస్టాండ్ వరకూ టాటా మ్యాజిక్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డిలు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆటో వర్కర్స్ యూనియన్ వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ట్యాక్సీ కలిగిన ఆటో, టాటా మ్యాజిక్ వాహనదారులకు ప్రతి ఏటా రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారని గుర్తు చేశారు. బతుకు భారం అవుతోందని తమ సమస్యలను పాదయాత్ర సమయంలో ఆటో సంఘాల నాయకులు అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్‌కు విన్నవించడంతో మీకు నేనున్నాని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ప్రతి ఏటా మాకు రూ.10వేలు అందజేసి మాట నిలబెట్టుకున్నాడని తెలియజేశారు. ఇందుకు కృతజ్ఞతాభావంగా మేము సైతం ప్రతి గడపకు వెళ్లి మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, రాజంపేట ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా కొరముట్ల శ్రీనివాసులుని గెలిపించుకోవడానికి మా వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. అలాగే శింగనమల వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వీరాంజనేయులును టిప్పర్ డ్రైవర్ అంటూ హేళన చేసిన చంద్రబాబుకు గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, జిల్లా కోఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్‌బాషా, సుధాకర్‌రాజు, జెడ్పీటీసీ రత్నమ్మ, తుమ్మల సురేష్, పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్, సుబ్రమణ్యంరాజు, సుబ్బయ్య, దార్ల చంద్రశేఖర్, గోపి, మహేష్ రెడ్డి, పుష్పలత, బండారు మల్లి, కొరెడ్డి సిద్దయ్య, వైఎస్ కరీముల్లా, రమణ, కన్నా, వెంకటేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

సమస్యలతో సతమవుతున్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధితోపాటుగా సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిచ్చిన వైఎస్సార్‌సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు అందరూ సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు తెలిపారు. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో రైల్వేకోడూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

ఓటు చాలా విలువైంది

ఓబులవారిపల్లె : ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైందని ఎంపీడీఓ కుళ్లాయి స్వామి అన్నారు. మండల హెడ్‌క్వార్టర్‌లోని వెలుగు కార్యాలయంలో శనివారం ఉదయం అంగన్‌వాడీ టీచర్లు, వెలుగు సమాఖ్య మహిళా మండలి సంఘ సభ్యులతో కలిసి ఎంపీడీఓ ఓటరు అవగాహన దినోత్సవం నిర్వహించారు. వచ్చే నెలలో పోలింగ్ ఉన్నందున ప్రజలకు ఓటు వేసే విషయంపై అవగాహన ర్యాలీ చేపట్టినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ రామ్మోహన్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మున్నీ, వెలుగు ఏపీఎం ఆర్ముగం, సీసీలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ప్రశాంతంగా నిర్వహించడమే ధ్యేయం

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, ఎస్ఐ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట టౌన్ నుంచి కేంద్ర సాయుధబలగాలు, పోలీస్ సిబ్బంది శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా, ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలంతా స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ప్రధాన ధ్యేయమని సీఐ పురుషోత్తం రాజు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న జడ్జి శ్రీనివాసకల్యాణ్

సిద్దవటం : చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సిద్దవటం కోర్టు జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీనివాసకల్యాణ్ అన్నారు. శనివారం మండలంలోని కొమ్మనాయునిపల్లి గ్రామంలో శనివారం చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జిల్లా లీగల్ సర్వీసెస్ కమిటీ ఆదేశాల మేరకు మోడల్ గ్రామమైన కొమ్మనాయునిపల్లిలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామంలో ఎవరూ ఎలాంటి తగాదాలకు పోకూడదన్నారు. సమస్యల పరిష్కారం కోసం లీగల్ కమిటీ సర్వీసెస్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకరయ్య, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ప్రకాష్, గ్రామ సర్పంచ్ ప్రతినిధి బాలయ్య, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, గ్రామ ప్రజలు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కిరాణా వర్తకులకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలి



మాట్లాడుతున్న సనిశెట్టి నవీన్‌కుమార్

రాజంపేట టౌన్ : తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు సనిశెట్టి నవీన్‌కుమార్ హితవు పలికారు. స్థానిక వాణిజ్య విభాగం కార్యాలయంలో శనివారం నవీన్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. ఇటీవల ప్రతిపక్ష నేత రావులపాలెం సభలో కిరాణా షాపుల్లో గంజాయి దొరుకుతుందని మాట్లాడటం ఆయన దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతోందన్నారు. కిరాణా వర్తకులు ఎంతో నిజాయితీగా వ్యాపారాలు చేసుకోవడంతోపాటు వివాదాలకు దూరంగా ఉంటారని అలాంటి వర్తకులను బాబు కించపరచడం క్షమించరానిదన్నారు. రాష్ట్రంలోని కిరాణా వర్తకులకు చంద్రబాబునాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెత్తందారులకు మేలు చేసే చంద్రబాబు నాయుడు పేదలను చులకన చేస్తూ మాట్లాడటం ఇటీవల పరిపాటిగా మారిందన్నారు. సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేద అయిన టిప్పర్ డ్రైవర్‌ను శాసనసభకు పంపేందుకు టికెట్ ఇస్తే, చంద్రబాబునాయుడు ఆ టిప్పర్ డ్రైవర్‌ను కూడా హేళన చేస్తూ మాట్లాడాడని ఈ సందర్భంగా నవీన్ గుర్తు చేశారు. పేదలు, వెనకబడిన వర్గాలను చులకన చేసి మాట్లాడే చంద్రబాబునాయుడుకు ఆయా వర్గాల ప్రజలు వచ్చే ఎన్నికల్లో గట్టిబుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం ప్రతినిధులు అవినాష్, బొగ్గరపు రాజేష్, ఏల్చూరి గుప్తా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ



పిల్లలకు ఓఆర్ఎస్ అందజేస్తున్న దృశ్యం

పెనగలూరు (ఓబులవారిపల్లె) : వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఆర్‌ఎంపీ వైద్యులు కొత్తపల్లె కళాచంద్ర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. శనివారం మండలంలోని నారాయణ నెల్లూరు పంచాయతీ పరిధిలోని దిగువ నారాయణ నెల్లూరు, ఇసుకపల్లె ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎవరు కూడా ఎండలో తిరగరాదని సూచించారు. ప్రస్తుతం అత్యధిక ఉష్ణోగ్రతలో నమోదవుతున్నాయని బయట తిరిగితే వడదెబ్బ సోకే ప్రమాదం ఉందన్నారు. పిల్లలకు ప్రతిరోజూ మజ్జిగ, మంచి నీరు అందించాలన్నారు. గ్రామంలోని వృద్ధులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తామని చెప్పారు.

మానవత ఆధ్వర్యంలో తోఫా పంపిణీ

రాయచోటి టౌన్ : పట్టణంలోని మాసాపేటలో మానవత సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. శనివారం ఆ సంస్థ ఉపాధ్యక్షులు సంచుల ఖాదర్ బాషా ఆర్థిక సహకారంతో సంస్థ అధ్యక్షులు చింతంరెడ్డి వెంకట్రామిరెడ్డి రంజాన్ తోఫా కానుకలు అందజేశారు. రంజాన్ పండుగను అందరూ సంతోషంతగా జరుపుకోవడానికే ముస్లిం పేదలకు రంజాన్ తోఫాను అందిస్తున్నట్లు వారు తెలిపారు. తోఫా పంపిణీ కోసం సంచుల ఖాదర్ బాషాతోపాటు ఒంటేరు రెడ్డిమోహన్, గాండ్లపెంట హిదాయతుల్లా, మన్నూరు మహబూబ్ పీర్, జుల్లు వలిల సహకరించారన్నారు. కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఆరమాటి శివగంగిరెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు సహదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బ్రహ్మానందరెడ్డి, కో - చైర్మన్ షకీల్, మాజీ అధ్యక్షులు గుండపల్లె వెంకటేష్, నూర్ బాషా, కొండూరు షఫీ, సభ్యులు బీఏ నాగయ్య, శ్రీధర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే జగనే రావాలి



సుండుపల్లె మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న మిథున్‌రెడ్డి, ఆకేపాటిలు



ప్రార్థనలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు ఎంపీ మేడా, ఎంపీ మిథున్‌రెడ్డి, ఆకేపాటి

సుండుపల్లెలో ఎన్నికల ప్రచారంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటిలు

సుండుపల్లె(రాజంపేట) : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిందని, అది అలాగే కొనసాగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలనే నిర్ణయానికి ప్రజలు వచ్చేశారని రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి అన్నారు. శనివారం రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లె మండలంలోని చిన్నగొల్లపల్లె, మడితాడు, రాయవరం, పెద్దనేనికాల్వ పంచాయతీలలో పల్లెలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలన్న, అవ్వాతాతలకు ఇంటి వద్దకే పెన్షన్ రావాలన్న, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి మాట్లాడుతూ సుండుపల్లె మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో తాను ముందంజలో ఉంటానన్నారు. తనతోపాటు ఎంపీ అభ్యర్థిగా మిథున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలో రావడం తథ్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, అజంతమ్మ, మండల కన్వీనరు రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు రెహమాన్‌ఖాన్, బీఎల్ నరసింహారెడ్డి, ఆరంరెడ్డి, మదన్‌రెడ్డి, సర్పంచి రామజయచంద్ర, జెడ్పీటీసీ ఇస్మాయిల్, ఎంపీటీసీ, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్యనాయకులు, బూత్‌కమిటీ సభ్యులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

ముస్లింలకు అండగా నిలిచింది..

రాష్ట్రంలో ముస్లింలకు అండగా నిలిచింది ఒక్క సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ముస్లింలపై ఆయనకు ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయనేది గుర్తుపెట్టుకోవాలని రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి అన్నారు. శనివారం సుండుపల్లె ముడుంపాడు మసీదులో జరిగిన రంజాన్ ప్రార్థనలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి హయాంలో ముస్లిం మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. ఇప్పుడు ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రాజకీయంగా, సామాజికంగా ముస్లింల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కల్లబొల్లి మాటలతో వస్తున్న పొత్తు పార్టీలను నమ్మరాదని కోరారు. ముస్లింలు ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు.

సంక్షేమానికి పట్టం కట్టండి



వెలిగల్లులో ప్రచారం నిర్వహిస్తున్న సుదీప్‌రెడ్డి

గాలివీడు : రాష్ట్రంలో పేదరికం లేకుండా ప్రజలందరూ ఉన్నత స్థాయిలో ఉండాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమానికి తోడ్పాటునివ్వాలని మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ సుదీప్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వైఎస్సార్ వెలిగల్లు, తాండ, ఎస్సీ కాలనీల్లోని ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లును కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషణ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్‌మొహిద్దీన్, సర్పంచ్‌లు బాబా ఫక్రుద్దీన్, ఉమాపతిరెడ్డి, చెన్నవకేశరెడ్డి, ఎంపీటీసీ నవాజ్ అలీ, నాయకులు గుమ్మా ప్రభాకర్, ఆంజనేయులురెడ్డి, రమణారెడ్డి, విశ్వనాథరెడ్డి, ధర్మారెడ్డి, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

నందలూరు(రాజంపేట) : ఎన్నికల ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్ఐ అబ్దుల్ జహీర్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఈదరపల్లి గ్రామంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి అందరూ పోలీసులకు సహకరించాలని తెలియజేశారు. గ్రామంలో ఎటువంటి ఘర్షణలు జరిగినా కేసులు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

వీరబల్లె (రాయచోటి టౌన్) : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న వచ్చినప్పటి నుంచి పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వీరబల్లె ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో కలసి రాయచోటి - రాజంపేట రోడ్డు మార్గంలోని తాటిగుంటపల్లె సర్కిల్ వద్ద శనివారం వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగదు, బంగారు వంటివి పెద్దమొత్తంలో తీసుకెళ్లకూడదని చెప్పారు.

లక్కిరెడ్డిపల్లె : ఎన్నికలు దృష్ట్యా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలలో అక్రమ మద్యం, డబ్బు తరలిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో ఎండలు మండుతున్న నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా చూసుకోవాలని యండపల్లె పీహెచ్‌సి ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాం కో-ఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి చెప్పారు. శనివారం మాధవరం జెడ్పీ హైస్కూల్ ఆవరణలో ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గీతాంజలి, ఎంఎల్‌హెచ్‌పీఎస్ షెహనాజ్, జయకుమార్, వంశీధర్‌రెడ్డి, ఆశాలు రెడ్డిరాణి, అనసూయమ్మ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో వలసలు ఆగాయి

రామాపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత ఎస్సీ, ఎస్టీల వలసలు పూర్తిస్థాయిలో ఆగిపోయాయని అన్నమయ్య జిల్లా బీసీ నాయకులు విజయభాస్కర్ అన్నారు. శనివారం మండలంలోని బండపల్లి గ్రామ హరిజనవాడలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. దీంతో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లే ఎస్సీ, ఎస్టీలు గ్రామాల్లోనే పనులు చేసుకుంటూ సంతోషంగా జీవిస్తున్నారన్నారు.

లైసెన్స్ తప్పనిసరి

రాజంపేట : వాహనదారులకు లైసెన్స్ తప్పనిసరి అనేది గుర్తుంచుకోవాలని జిల్లా రవాణా శాఖాధికారి భరత్‌చౌహాన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంవీఐ క్యాంపస్‌లో నూతనంగా నిర్మించిన డ్రైవింగ్ ట్రాక్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో రాజంపేట ఎంవీఐ వినోద్‌కుమార్, ఎంవీఐ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సిద్దవటం : మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం కేంద్రాన్ని శనివారం తహసీల్దారు మురాషావలి ప్రారంభించారు.

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

- 12 గంటలపాటు ఏకధాటిగా ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డి



చిన్నమండెం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం : వైఎస్సార్‌సీపీ పాలనలో అందిన సంక్షేమం జరిగిన అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికలలో తిరిగి వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం చిన్నమండెం మండలం కేశాపురం, దేవగుడిపల్లె గ్రామ పంచాయతీలో ఉదయం 6 గంటల నుంచి 12 గంటలపాటు శ్రీకాంత్‌రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భారీ జన సందోహం ఆయన వెంట రాగా, ప్రతి ఇంటా ఆత్మీయ పలుకరింపులు కనిపించాయి. జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలను మరోమారు ఆశీర్వదించాలని, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శ్రీకాంత్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు.

దళితుల మనోభావాలను దెబ్బతీసిన చంద్రబాబుకు బుద్ధిచెబుదాం

చంద్రబాబుకు దళితులంటే చులకన అని గతంలో దళితులుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని అన్న చంద్రబాబు.. ఈ మధ్య శింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్సీ అయినా వీరాంజనేయులు చేస్తున్న డ్రైవర్ వృత్తిని కించపరిచారని దళితులు శ్రీకాంత్‌రెడ్డి ఎదుట తెలియజేశారు. దళితులపై కపట ప్రేమ చూపే చంద్రబాబుకు వచ్చే తాగిన బుద్ధి చెబుతామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తమకు ఎవరి సిఫారసు లేకుండానే సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎంపీటీసీ రెడ్డప్ప, సర్పంచ్ సుధాకర్, దశరథ, సుధాకర్‌రెడ్డి, విజయ్, సుబ్బయ్య, ఖాజామొహిద్దీన్, నౌషద్, సీతాపతిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ ఉపేంద్రారెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఏజాజ్ అలీఖాన్, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, సర్పంచులు మునల్‌రెడ్డి, నజీర్‌అహ్మద్, లక్ష్మీరెడ్డి, అఫ్రోజ్, లోకేశ్వరరెడ్డి, జగన్నాథరెడ్డి, ఎంపీటీసీలు శ్యామ్, రమేష్, వెంకటప్పనాయుడు, నరసయ్యస్వామి, శ్రీరాములు, మాజీ సర్పంచ్ చక్రపాణిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ సుదర్శన్, షారుల్లా, యహియాఖాన్, జహీర్, బుర్హాన్ తదితరులు పాల్గొన్నారు.